# సీఎం కేసీఆర్‌తోనే సుస్థిర పాలన

- బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజ
- తొమ్మిదేండ్లలో దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- పలు మండలాల నుంచి వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక


మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లె చేరుతున్న గోపాల్ పేట మండలానికి చెందిన నాయకులు,కార్యకర్తలు

వనపర్తి, అక్టోబర్ 25 : కొట్లాడి సాధించుకున్న తెలంగాణకు సీఎం కేసీఆర్ ఈ పదేండ్లలో సుస్థిర, సుభిక్ష పాలన అందించారని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని మంత్రి నిరంజన్‌రెడ్డి నివాసంలో గోపాల్‌పేట మండలానికి చెందిన పలు గ్రామాలైన ఎదుట్ల, సాకలిపల్లి, గోవుల కుంట తండాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పదేండ్లలో సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు.ఈ పదేండ్లలోనే తెలంగాణను దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఎటువంటి విద్వేషాలు లేకుండా పాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని పరిపాలన దేశానికే మార్గదర్శ కంగా నిలుస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుంటుందన్నారు. కేసీఆర్ పోరాట ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నారని, వారికి గుణపాఠం చెప్పే సమయం అసన్న మైందన్నారు. తాను రాజకీయాలు మొదలు పెట్టినప్పటి నుంచి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్నానని, ఈ పదేండ్లలో నియోజకవర్గంలోని తండాలు, మారుమూల పల్లెలకు రోడ్డు సౌకర్యం, మెరుగైన వసతులు కల్పించినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాగా చేసుకొని అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రగతి చూసి బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని కోరారు. ఎన్నికల్లో తనకు మద్దతు నిచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గురువారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగే సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎదుట్ల ఎంపీటీసీ బాల్‌రెడ్డి, సాయిరెడ్డి, ఉపసర్పంచ్ క్రాంతి, విష్ణు, ఉడుముల గిరి, రాష్ట్ర సహకార యూనియన్ సభ్యులు తిరుమల మహేశ్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ విజయ్‌కుమార్, పట్టణ ఎన్నికల సమన్వయ కర్త అరుణ ప్రకాశ్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తియాదవ్, బీఆర్ఎస్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, రాములుయాదవ్, ఆవుల రమేశ్, నక్కమహేశ్ పాల్గొన్నారు.


హున్యనాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## బీఆర్ఎస్ సర్పంచ్ భర్తకు ఎమ్మెల్సీ కవిత నివాళి

బాలానగర్, అక్టోబర్ 25: మండలంలోని తిరుమలగిరి సర్పంచ్ క్లేసీబాయి భర్త హున్య నాయక్ ఇటీవల మృతిచెందాడు. బుధవారం నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరై మృతుడి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిరేణి ఫైనాన్స్ డైరెక్టర్, ఐఆర్ఎస్ బలరాం నాయక్, పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేత, వికారాబాద్ కలెక్టర్ నారాయణ్ రెడ్డి, టీజీసీసీ చైర్మన్ వాల్యానాయక్, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్‌నాయక్, వైస్ ఎంపీపీ వెంకటాచారి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్

## ఎన్నికల నియామావళి పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, అక్టోబర్ 25 : జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్ , స్టాటస్టిక్ సర్విలియాన్స్ టీంలు ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజూ కేటాయించిన స్థలంలో ఉంటూ పకడ్బందీగా విధులు నిర్వహిం చాలని సూచించారు. పట్టుకున్న నగదు, ఆభరణాలు ఉంటే 12గంటలలోగా జిల్లా సీజర్ రిలీజ్ కమిటీకి అప్పగించాలన్నారు. అదికూడా మేజిస్ట్రియల్ అధికారి ద్వారానే జరగాలని సూచించారు. ఎన్నికలపై ఫిర్యాదులు వస్తే వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా రాజకీయ పార్టీలకు అవసరమైన ప్రచార అనుమతులు సకాలంలో పూర్తి చేసేందుకు సంబంధించిన వ్యయం ఎప్పటికప్పుడు గణాంక అధికారికి అప్పజేప్పాలన్నారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు, సీజర్ రికరింగ్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో పద్మావతి, జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యానిఫెస్టోతోనే ప్రతిపక్షాలకు మైండ్‌బ్లాంక్

- పేదలు, మహిళలకు పెద్దపీటపై సర్వత్రా హర్షం
- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం
- మళ్లీ అధికారంలోకి వచ్చేది కారే.. సీఎం సారే
- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఆత్మకూరు, అక్టోబర్ 25: సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్‌బ్లాంక్ అయ్యిందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణం సమీపంలోని బుధవారం ఏర్పాటుచేసుకున్న ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదాయం పెంచాలి, పేదలకు పంచాలనే విధానంతోనే తొమ్మిదిన్నరేండ్లుగా పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. మన నిధులు మనకే అనే నినాదాన్ని పూర్తిస్థాయిలో అమలుచేస్తూ రాష్ట్రంలోని ప్రతి పల్లెను, బస్తీని సమగ్రంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కారేనని మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ సారేనని ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పథకాల లబ్ధిపొందని కుటుంబం అంటూ లేదని, వారి ఆశీర్వాదాలే మరోసారి బీఆర్ఎస్ పార్టీకి గెలుపునందిస్తాయన్నారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు, బూత్ కమిటీ ప్రతినిధులు, అనుబంధ కమిటీల ప్రతినిధులు గడప గడపనూ తట్టి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటేసేందుకు కృషిచేయాలన్నారు. కార్యకర్తలు సైనికుల్లా శ్రమించి పార్టీ విజయానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. రెండు మూడు రోజుల్లో మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వచ్చేనెల 6న సీఎం కేసీఆర్ మక్తల్‌కు రానున్నారని చెప్పారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు ప్రతి గ్రామం నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయగౌడ్, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, పీఏసీసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎం పీపీ మొగిళి శ్రీధర్ గౌడ్, సర్పంచులు, ఎం పీటీసీలు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ బూత్ కమిటి ప్రతినిధులు, అ నుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.


కమాండర్ అధికారులతో సమావేశమైన ఎస్పీ రక్షితా మూర్తి

## స్వేచ్ఛాయుతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

- ఎస్పీ రక్షితామూర్తి

వనపర్తి టౌన్, అక్టోబర్ 25 : ప్రతిఒక్కరూ తన ఓటుహక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని ఎస్పీ రక్షితామూర్తి సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో కేంద్ర బలగాల అధికారులు, సిబ్బందితో బుధవారం ఆమె సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేంద్ర బలగాలు, జిల్లా పోలీస్ శాఖ అధికారులతో కలిసి ఎన్నికలకు ముందురోజు, పోలింగ్ రోజు, ఎన్నికల తర్వాత ఎలాంటి అవాంఛనీయ ఘటనలు విధులు నిర్వర్తించాలన్నారు. ఓటర్లు భయాందోళనలు చెందకుండా తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవడంలో భరోసాను కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ నిర్వహిస్తారని తెలిపారు. ఎన్నికల రోజు, ఎన్నికల తర్వాత విధులు నిర్వహించాలని, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లో బందోబస్త్, రూట్ బందోబస్త్, అత్యవసర సమయాల్లో విధులు నిర్వహిస్తారని తెలిపారు. కేంద్ర బలగాలు ఉండడానికి సరియైన వసతి ఏర్పాట్లు చేయాలని, వారితో కలిసి పనిచేయాలని డీఎస్పీ ఆనంద్‌రెడ్డిని ఆమె ఆదేశించారు. సమావేశంలో డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, అసిస్టెంట్ కమాండర్ రాబిన్, ప్రమోద్, సీఐలు శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వర్, రత్నం, అప్పలనాయుడు ఉన్నారు.

## రంగాపురం చెక్‌పోస్టు వద్ద రూ.4లక్షలు పట్టివేత

పెబ్బేరు, అక్టోబర్ 25 : 44వ నెంబరు జాతీయరహదారిపై రంగాపురంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టు వద్ద బుధవారం ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.4లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు. ఏపీలోని గుంతకల్ నుంచి కొందరు వ్యక్తులు ఒక దైవకార్యానికి ఖర్చు పెట్టే నిమిత్తం హైదరాబాద్‌కు నగదును తరలిస్తున్న క్రమంలో పట్టుబడినట్లు ఆయన చెప్పారు. డబ్బును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.


పట్టుబడిన డబ్బుతో పెబ్బేరు పోలీసులు

## జోగుళాంబ సన్నిధితో గద్వాల జోన్ డీఐజీ

అలంపూర్, అక్టోబర్ 25 : జోగుళాంబ గద్వాల జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ కుటుంబ సమేతంగా బుధవారం జోగుళాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకున్నారు. వారికి ఆలయ పాలక మండలి కమిటీ చైర్మన్ చిన్న కృష్ణయ్యనాయుడు, ఆలయ ఈవో పురేందర్‌కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పలికారు..


అమ్మవారి ఆలయ ఆవరణలో డీఐజీ కుటుంబసభ్యులు